# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 396 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.15.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## 16 నుంచి ఖాతాల్లోకి రైతుభరోసా డబ్బులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

రైతు భరోసా చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అందుకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ సిద్ధం చేస్తోంది. ఈ నెల 16న రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు కసరత్తు చేపట్టింది. ఇటీవల జరిగిన వ్యవసాయ శాఖ సమీక్ష, మంత్రిమండలి సమావేశాల్లో రైతుభరోసా సాయంపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి చర్చించారు. ఆర్థిక శాఖ అంచనాలను రూపొందించి సీఎంకు నివేదించగా, నిధుల విడుదలకు ఆయన ఆమోదించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేసేందుకు లబ్ధిదారుల జాబితాను వ్యవసాయశాఖ సిద్ధం చేస్తోంది. ఈ నెల 16న మంత్రులతో సీఎం సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అదే రోజు సీఎం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి రైతు నేస్తం కార్యక్రమం కింద వివిధ జిల్లాల రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రతి మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతు నేస్తం కింద రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్?ను నిర్వహించనున్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించి సందేహాలను నివృత్తి చేయనున్నారు. సీఎం పాల్గొనే ముఖాముఖి కార్యక్రమం 16న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 1500 రైతు వేదికల్లో ఇది ప్రత్యక్ష ప్రసారం కానుంది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష, కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన ఆదేశించారు. బాండ్ల విక్రయం మొత్తం ఖజానాకు.. బాండ్ల విక్రయం ద్వారా ఈ మంగళవారం రూ.3000 కోట్లు ఖజానాకు జమ అయ్యాయి. తాజాగా మరో రూ.4000 కోట్ల విలువైన బాండ్లను కూడా జారీ చేశారు. వచ్చే మంగళవారం బాండ్ల వేలం తర్వాత ఆ మొత్తం కూడా ఖజానాకు చేరుతుంది. ఆ మొత్తాలతో రైతు భరోసాకు నిధుల సర్దుబాటు చేయనున్నారు.

## విమానం తోక భాగంలో ఎయిర్ హొస్టెస్ మృతదేహం లభ్యం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన సంఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి అటు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు కూడా ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం శిథిలాలను తొలగిస్తుండగా విమానం తోక భాగంలో మరో మృతదేహాన్ని గుర్తించారు. తోక భాగాన్ని తొలగిస్తుండ గా లభ్యమైన మృతదేహం విమాన సిబ్బందిలోని ఎయిర్‌హొస్టెస్‌దిగా అధి కారులు ధృవీకరించారు. అహ్మదాబాద నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయానికి సమీపం లోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస సముదా యంపై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానం చాలా వరకు మంటల్లో కాలిపోగా, తోక భాగం మాత్రం ఒక భవనంపై ఇరుక్కుపోయింది.ప్రమాదానికి ముందు విమానం సీనియర్ పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్ చివరి ఐదు సెకన్ల ఆడియో సందేశం ఒకటి వెలుగులోకి వచ్చింది.

## స్థానిక ఎన్నికలు రేవంత్‌కు బిగ్ టాస్క్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రెడీ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. ముందుగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నారు. దానికి సంబంధించి ఈ నెలలోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు క్యాడర్ కు సంకేతాలు అందుతున్నాయి. స్థానిక ఎన్నికలను పూర్తి చేయడం రేవంత్ రెడ్డి ముందు ఉన్న బిగ్ టాస్క్, ఇప్పటికే లేనిపోని అంశాలతో లింక్ పెట్టుకోవడంతో ఎప్పటికప్పుడు వాయిదాలు వేయాల్సి వచ్చింది.

రైతు భరోసా అకౌంట్లలో జమ చేసి ఎన్నికలకు !

రైతు భరోసా నిధుల్ని రైతుల అకౌంట్లలో జమ చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నిధుల సమీకరణ చేసుకుంటోంది. వారం పది రోజుల్లో రైతు భరోసాను ఒకే సారి అకౌంట్లలో జమ చేసి పంచాయతీ ఎన్నికల్ని ప్రకటించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికలను మొదటిగా నిర్వహించడం వల్ల.. రైతుల అకౌంట్లలో జమ చేస్తే.. సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. మంత్రి సీతక్క ఇప్పటికే ఇలాంటి సంకేతాలు ఇచ్చారు.

పంచాయతీ తర్వాత పరిషత్, మున్సిపల్ ఎన్నికలు

గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవీ కాలం 2024 జనవరి 31తో, ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవీ కాలం 2024 జూన్‌లో ముగిసింది. గ్రేటర్ సహా మున్సిపాలిటీల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది . అన్నింటికీ వరుసగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఉంది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే.. స్థానిక ఎన్నికలను పూర్తి చేయాలనుకున్నారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ అనుమతి ఇవ్వలేదో.. సీఎం రేవంత్ వెనుకడుగువేశారో కానీ.. వాయిదాలు పడుతూ వస్తున్నాయి.

అనేక సమస్యలను నెత్తి మీదకు తెచ్చుకున్న వైనం

స్థానిక ఎన్నికలను రాజకీయ నిర్ణయాలతో సంబంధం లేకుండా నిర్వహించుకోవాల్సింది. కానీ బీసీ రిజర్వేషన్లతో ముడిపెట్టారు. రిజర్వేషన్లు కల్పించడం దాదాపుగా అసాధ్యమని తెలిసినా ఇస్తామని ప్రచారం చేసుకున్నారు. ఇప్పుడు చట్టపరంగా ఇవ్వలేదని స్పష్టమయింది. పార్టీపరంగా ఇద్దామని ఇతర పార్టీలకు చాలెంజ్ చేస్తున్నారు. ఇక పథకాల అమలుపై వ్యతిరేక ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. అన్నింటినీ తట్టుకుని ఇప్పుడు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. తమ పట్టు తగ్గలేదని.. జరుగుతున్న ప్రచారం అంతా ఫేక్ అని నిరూపించుకోవాల్సిన అవసరం పడింది.

## హైకోర్టు కీలక నిర్ణయం..

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : కర్ణాటకలో చాలా కాలం నుంచి బైక్ టాక్సీ సేవలపై వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం బైక్ టాక్సీ సేవలను బ్యాన్ చేయగా దీనిపై ప్రముఖ స్టార్టప్ రాపిడో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై స్టే ఇవ్వాలని కోరింది. అయితే తాజాగా కర్ణాటక హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ జూన్ 16 నుంచి బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. దీనికి కొన్ని రోజుల ముందు కర్ణాటక రవాణా శాఖ అక్కడ బైక్ టాక్సీ సేవలను ఆఫర్ చేస్తున్న కంపెనీలకు నోటీసులు పంపుతూ చట్టప్రకారం ఈ సేవలు అక్రమమైనవిగా పేర్కొంది. కమర్షియల్ వాహనాలను మాత్రమే పబ్లిక్ రవాణా కోసం బైక్ టాక్సీలుగా నడిపించేందుకు వీలవుతుందని తేల్చి చెప్పింది. ప్రస్తుతం కోర్టు తీర్పుతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు కర్ణాటక వ్యాప్తంగా తమ బైక్ టాక్సీ సేవలను మూసేయాల్సి ఉంటుంది.

## వారంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ మంత్రి సీతక్క

మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 14

లోకల్ బాడీ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. వారం రోజుల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సీతక్క ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రెండు మూడు రోజుల్లో రైతులకు రైతు భరోసా డబ్బులిస్తామని చెప్పారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. నోటిఫికేషన్ వచ్చిన నెలరోజుల లోపే ఎన్నికలను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు గతేడాది జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు ఏప్రిల్ లోనే ముగిశాయి. ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జులైలో




స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది.

## వచ్చే నెలలో స్థానిక ఎన్నికలకు సర్కార్ రెడీ ! సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల మధ్య 10-15 రోజుల గ్యాప్

**స్థానిక ఎన్నికలకు సర్కార్ రెడీ!**
**వచ్చే నెలలోనే ఉంటాయని సీఎం సంకేతాలు**
**క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పని చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం..**
**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశం**
**అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని సూచన**
**సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల మధ్య 10-15 రోజుల గ్యాప్**
**ఆ తర్వాత జడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

హైదరాబాద్, స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతున్నది. వచ్చే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసేలా కష్టపడి పని చేయాలని నేతలకు ఇటీవల దిశానిర్దేశం చేశారు. ఈ టాస్క్‌ను ప్రతి ఎమ్మెల్యే, మంత్రి సక్సెస్ చేయాలని.. ఇందుకు ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ లీడర్లు సహకరించాలని సూచించారు. ఈ ఎన్నికలు ఏడాదిన్నర ప్రభుత్వ పనితీరుకు పరీక్ష లాంటివని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని చెప్పినట్టు తెలిసింది. క్యాడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మంత్రులు కూడా నియోజకవర్గాల బాట పట్టారు. లోకల్బాడీ ఎన్నికల టాస్క్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్రెడ్డి అప్పగించారు. ఇటీవల మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడిన ఆయన.. ఎన్నికలు కాస్త లేట్‌అయినా 100 శాతం కొట్టి తీరాలని, క్లీన్‌స్వీప్ చేయాలని అన్నట్టు తెలిసింది. ‘జిల్లా మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను గడపగడపకూ చేర్చాలి. ఈ నెల చివరి వారం కల్లా నియోజకవర్గాల్లో అన్ని గ్రామాలను ఎమ్మెల్యేలు చుట్టి రావాలి. ఇక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుంచి కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల దాకా పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. గెలుపు గుర్రాలనే బరిలోకి దింపాలి. పార్టీ కోసం ముందు నుంచి పనిచేసినోళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. రెబల్స్ అనే మాట రాకుండా, అప్రమత్తంగా ఉంటేనే వందకు వందశాతం క్లీన్‌స్వీప్ చేయగలం’ అని చెప్పి నట్టు సమాచారం. ప్రతి నియోజకవర్గంలో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలను రూపొందించేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని సీఎం చెప్పడంతో.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా ఇప్పటికే నియోజకవర్గాల్లో పాగా వేశారు. క్యాడర్‌తో సంప్రదింపులు కొనసాగిస్తూనే క్షేత్రస్థాయిలో తిరుగుతూ శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

సర్పంచ్, ఎంపీటీసీలో ఏది ముందు ?

సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ఏవి ముందు జరిగినా.. వీటి మధ్య కేవలం 10- నుంచి15 రోజుల వ్యవధి మాత్రమే ఉండనున్నట్టు తెలిసింది. ఆ తర్వాతే జడ్పీటీసీ, మున్సిపల్‌ఎన్నికలు నిర్వహించనున్నట్టు సమాచారం. సర్పంచ్‌ఎన్నికల్లో పార్టీ సింబల్‌ఉండదు. ఎంపీటీసీ ఎన్నికలు




మాత్రం పార్టీ గుర్తుతో జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఏ ఎన్నికలు ముందు నిర్వహిస్తే అధికార పార్టీకి లాభం అనే చర్చ కాంగ్రెస్వర్గాల్లో జరుగుతున్నది. దీనిపై ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. కాగా, ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఎన్నికలు ముందు నిర్వహించి, ఆ తర్వాతే ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నట్టు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయిలో ఎదుర్కోనున్న తొలి ఎన్నికలు కావడంతో అధికార పార్టీ సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది.

ఇటీవల మంత్రివర్గ విస్తరణ చేయడంతో పాటు పీసీసీ కార్యవర్గాన్ని సైతం ప్రకటించడంతో కాంగ్రెస్క్యాడర్లోజోష్మీద ఉంది. దీనికితోడు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్కుమార్గౌడ్ పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టారు. లోకల్బాడీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా రివ్యూలు నిర్వహిస్తూ అటు లీడర్లను, క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడ్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నారు.

ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు..

లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు సర్కార్ నుంచి ఇటీవల ఆదేశాలు అందాయి. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపుతో పాటు ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసింది. కేవలం రిజర్వేషన్లు, నోటిఫికేషన్ తేదీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల కోసం వేచిచూస్తున్నది. కాగా, ఇప్పటి వరకు స్థానిక సంస్థల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్ల ప్రకారమే తాజాగా ఎన్నికలు జరుగుతాయని ఆఫీసర్లు చెప్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో ఆమోదించి పంపిన బిల్లు రాష్ట్రపతి దగ్గరే పెండింగ్‌లో ఉంది. అది ఇప్పట్లో తేలే పరిస్థితి కనిపించకపోవడంతో పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో చట్ట ప్రకారం బీసీలకు 23 శాతం వరకు సీట్లు కేటాయించినా.. ఓపెన్ కేటగిరీలో మిగిలిన సీట్లను కేటాయించనున్నట్టు తెలిసింది.

## మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది



నివాస్ న్యూస్ ప్రతినిధి

మోడీ నాయకత్వంలో భారతదేశం గత 11 సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని భాజపా నియోజకవర్గ ఇన్చార్జి కర్ని స్వామి అన్నారు.. శనివారం సంఘం బండ గ్రామంలో జరిగిన 11 ఏళ్ల బాజాపా పాలన అభివృద్ధి ఫలాలు, మరియు భాజపా గ్రామీణ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 60 ఏళ్ల కాంగ్రెస్ అవినీతి పాలన చమర గీతం పాడి గత 11 ఏళ్లగా మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.. దేశ రక్షణ లో ఆపరేషన్ సింధూర లాంటి సైనిక చర్యతో దేశ ప్రజల మన్నన లను చూరకొన్నారని, ఆర్టికల్ 370 రద్దు, రైతులకు మద్దతు ధర అందించడం, డబల్ ఇంజన్ సర్కార్లతో దేశ ప్రజలకు సుస్థిర పాలన అందించారని కొనియాడారు, భాజాపా మక్తల్ మండల గ్రామీణ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా భాజపా అందించిన సుపరిపాలన ఫలితాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి చేరవేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు, బాధ్యతల స్వీకారం కార్యక్రమానంతరం భాజపా మక్తల్ మండల గ్రామీణ కార్యవర్గం బాధ్యతలను స్వీకరించింది ఈ సందర్భంగా భాజపా నాయకులు బలరామిరెడ్డి మాట్లాడుతూ కొత్త అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసే మండలంలో పార్టీ పటిష్టత కు కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు జయానంద్ రెడ్డి, వెంకట్ రాములు, చీరాల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,నరేష్ సాగర్,స్వాగత్ సత్యనారాయణ, ప్రసన్న, రంగారెడ్డి, లక్ష్మీపతి యాదవ్, లింగప్ప, మండల కమిటీ సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ వినతి.

### కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగ ఉపాధ్యాయులకు 17 శాతం హెచ్ ఆర్ ఎ చెల్లించాలి



నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పాల్వంచ కొత్తగూడెం పట్టణాలు మునిసిపల్ కార్పొరేషన్ గా మారినందున నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులకు 17 శాతం హెచ్ఆర్ఏలు ఇవ్వాలని, అదేవిధంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతున్న సర్దుబా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పారదర్శకంగా చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం రాజయ్య,జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శిలు ఎస్కే పాషా, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ డి దాసు డి..తావూరియా ,ఆడిట్ కమిటీ సభ్యులు జి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆర్ సురేష్ బాబు, దుమ్ముగూడెం బాధ్యులు సురేష్,, అశ్వాపురం బాధ్యులు బి మంగీలాల్, చుంచుపల్లి బాధ్యులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు-టిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షుడిగా పూనేం నరసయ్య ఎన్నిక



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి

భద్రాద్రి కొత్తగూడెం: పి.ఆర్.టి.యు-టిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షుడిగా పూనేం నరసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి సమక్షంలో,రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పూనేం నరసయ్య కు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హక్కుల కోసం అంకిత భావంతో పనిచేస్తామన్నారు. జిల్లా స్థాయిలో పి.ఆర్.టి.యు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పి.ఆర్.టి.యు కుటుంబం అందరూ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## రక్తదానం చేయడం, అవయవ దానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత: డా.నాగరాజు.




నివాస్ న్యూస్ కొత్తగూడెం

ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా సింగరేణి గర్ల్స్ హై స్కూల్ లో ఈ రోజు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాతలను సన్మానించడమైనది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన కొత్తగూడెం లోని ప్రముఖ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయుటకు ఓ బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని, యువతకు ప్రోత్సహిస్తున్న, యువతకు మార్గదర్శకంగా ఉన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జరప్ల బాలు ను అభినందించారు. అలాగే, ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని, దీనిని ఓ ఫ్యాషన్ గా తీసుకోవాలని దీనికి గాను తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జె.బాలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్,ఇంగ్లీష్ బాలు నాయక్, యోగ గురువు గుములాపురం సత్యనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూల్ సింగ్,మద్దెల శివ కుమార్,ముజాహిదీన్, రాజేష్,జుబ్బు,సరిత, మునీలా,నిరంజన్,అజీమ్ ఖాన్,హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు : ఎమ్మెల్యే డా మురళి నాయక్



మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 14

మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్,మరియు ఎంపీ బలరాం నాయకుల వినతి మేరకు... మహబూబాబాద్ నియోజక వర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇళ్లు మహబూబాబాద్ నియోజక వర్గంలో ఎక్కువ ఆదివాసీ,గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని . మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లకు అందంగా 1500 ఇండ్లు కావాలని ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మరియు ఎంపీ బలరాం నాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి విన్నవించగా వారి కోరిక మేరకు 1000 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ గారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు...

## ముగిసిపోయిన ప్రేమ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో తన ప్రియురాల్ని కోల్పోయిన యువకుడు విషయం తెలిసి వెంటనే ముంబై నుంచి అహ్మదాబాద్‌కి చేరుకున్న ప్రియుడు ప్రియురాలి డెడ్ బాడీ కోసం.. వెయిటింగ్ రూమ్‌లో ఏడుస్తూ కూర్చున్న యువకుడు ఎవరి కోసం ఇక్కడికి వచ్చావని వీడియో రికార్డ్ చేస్తున్న వాళ్లు అడిగితే.. 'నా ప్రేమ' కోసమంటూ భారమైన మనసుతో సమాధానం ఇచ్చిన ప్రేమికుడు తన ప్రియురాలు ఎప్పటికీ తిరిగిరాదనే బాధలో కన్నీంటిపర్యంతమైన ప్రియుడు.ల ప్రియురాలు లండన్ ఎందుకు వెళ్తుందో ఇంకా తెలియాల్సి ఉంది...

## గురుకులాల్లోనూ డే స్కాలర్ చదువు సీఎం ఆదేశాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

గురుకులాల్లో డే స్కాలర్ వసతులపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ అధికారులకు ఆదేశాలిచ్చారు. మౌలిక వసతులను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి చదువుకొని, ఇళ్లకు వెళ్లేలా చూడాలన్నారు. కోరుకున్న విద్యార్థులకు గురుకులాల్లో సీట్లు ఇవ్వలేనందున డే స్కాలర్ల అవకాశం కల్పించాలన్నారు.

## ప్రజలు.నాకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తా : మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌ"పెద్దలు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మా పెద్దలు మల్లికార్జున ఖర్గే ,తెలంగాణ ఇచ్చిన ప్రదాత తల్లి సోనియమ్మ ఇస్ దేశ్ మే జితిని ఉనికి ఆవాజి ఉనికి ఉత్ని ఇస్తే దారి అని చెప్పి భారతదేశంలోని వెనుకబడ్డ జాతులను లేపి సంఖ్యాపరంగా మీ వెనకాల మేమున్నామంటూ దారి చూపినటువంటి రాహుల్ గాంధీ గారు ,కేసి వేణుగోపాల్ ,ప్రియాంక గాంధీ మన రాష్ట్రంలో కూడా కుల గణన చేసిన ,బీసీ బిడ్డ కాకున్నాగా మీ సంఖ్య ఇది అని చూపించిన వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా అధ్యక్షులు సుదీర్ఘకాలం రాజకీయాల్లో తనదంటూ ఒక ముద్ర వేసుకొని బీద బడుగు బలహీన వర్గాలకు దారి చూపిన మహేష్ అన్న , మిగతా మంత్రిమండలి అంతా, అదే విధంగా మన ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ అందరూ కూడా ఏ బాధ్యతతో మంత్రిమండలిలో నన్ను తీసుకున్నారో ఆ బాధ్యతను మనసా, వాచ, కర్మేనా, పరిపూర్ణంగా నిర్వహిస్తానని తెలియజేసుకుంటూ ఈ బాధ్యతను నాకు ఇచ్చినటువంటి పార్టీకి ప్రభుత్వానికి ఖచ్చితంగా రాబోయే రోజుల్లో బీసీల ఆలోచన విధానాన్ని బీసీల వెనుకబాటుతనాన్ని కచ్చితంగా సాధ్యమైనంతవరకు ముందుకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుంటానని అన్నారు పార్టీ అప్పజెప్పిన ఈ పెద్ద అవకాశాన్ని పూర్తిస్థాయిలో జీవితమంతా ప్రజలతోనే నా చావు కూడా ప్రజల దగ్గర ఉండే విధంగా దారి ఇచ్చారు కాబట్టి అదేవిధంగా మా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అందరూ ఎమ్మెల్యేల కు మరియు నన్ను ఈ స్థానంలో కూర్చున్న కూర్చోబెట్టినటువంటి మక్తల్ నియోజకవర్గ ప్రజలకు నా మనస్ఫూర్తిగా నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ యాదవ్, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు

## స్లోగా ఫార్మర్ రిజిస్ట్రీ 11 అంకెల సృష్టికి.. టెక్నికల్ ఇబ్బందులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

సర్వర్.. ఓటీపీ సమస్యలు రెండు చోట్ల భూమి ఉంటే కన్పించని వైనం కొత్త మండలాల సమస్య కార్డులపై స్పష్టత నో యాదాద్రి, ఫార్మర్ రిజిస్ట్రీలో రైతు యూనిక్ నెంబర్ ఎంట్రీకి టెక్నికల్ గా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సర్వర్ స్లోగా ఉండడం ఒక సమస్య అయితే.. రైతులకు ఓటీపీలు రావడం లేదు. భూమి రెండు చోట్ల ఉంటే 'అగ్రిస్టాక్'లో కన్పించడం లేదు. దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రారంభమై నెల గడుస్తున్నా ఉమ్మడి జిల్లాలో 20.5 శాతం ఐడీలు మాత్రమే క్రియేట్అయ్యాయి. ఒకే దేశం.. ఒకే కార్డు దిశగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా వ్యవసాయాన్ని చేర్చిన సంగతి తెలిసిందే. ప్రతి రైతుకు చెందిన భూముల పూర్తి వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా డిజిటలైజ్ చేస్తోంది. ప్రతి ఒక్కరికీ 12 అంకెలతో కూడిన ఆధార్ నెంబర్ కేటాయించినట్టుగానే ప్రతి రైతుకు 11 అంకెలతో యూనిక్ ఐడీని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ క్రియేట్ చేస్తోంది. ఫార్మర్ రిజిస్ట్రీని సెంట్రల్ స్కీమ్‌కు తప్పనిసరి చేస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. యూనిక్ ఐడీ ఉంటేనే కేంద్రం అమలు చేసే కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి స్కీమ్స్ వర్తిస్తాయని స్పష్టం చేసింది.

సర్వర్ స్లో.. ఓటీపీలు సరిగ్గా రావట్లే

ఫార్మర్ రిజిస్ట్రీ కోసం ఎన్ఐసీ 'అగ్రిస్టాక్'ను రూపొందించింది, ఈ యాప్‌ను అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి ప్రతి ఏఈవోకు లాగిన్, యూజర్ ఐడీలు అందించింది. ఈ యాప్‌లోనే ప్రతి రైతు ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, ఫోన్ నెంబర్‌ను ఏఈవోలు ఎంట్రీ చేస్తున్నారు. సర్వర్ ప్రాబ్లమ్ కారణంగా ఆలస్యమవుతోంది. ప్రతి రైతుకు మూడుసార్లు ఓటీపీ రావాల్సిఉండగా రెండుసార్లు వచ్చి మూడోసారి రావడం లేదు. దీంతో ఒక్కో రైతులకు మూడు నిమిషాల్లో యూనిక్ ఐడీ క్రియేట్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా 10 నుంచి 20 నిమిషాలు పడుతోంది. కొందరికీ మరింత ఆలస్యమవుతోంది.

భూమి రెండు చోట్ల ఉంటే..కన్పిస్తలే

ఒక్కోరైతు ఒకటి కంటే ఎక్కువ చోట్ల వివిధ సర్వే నెంబర్లలో భూములు కలిగి ఉన్నారు. ఆధార్ నెంబర్ ఎంట్రీ చేయగానే ఓటీపీ రావడం, భూమి ఉన్న రైతులకు సంబంధించిన వివరాలు కన్పిస్తున్నాయి. కానీ కొన్నిచోట్ల రెండు అంతకుమించి ప్రదేశాల్లో




భూమి కలిగిన రైతుల వివరాలు కన్పించడం లేదు. దీంతోపాటు కొత్త మండలాల సమస్య నెలకొంది. బీఆర్ఎస్ హయాంలో పలు కొత్త మండలాలు ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే వీటి వివరాలు సెంట్రల్ వద్ద సరిగా లేవు. పాత మండలాల పరిధిలోనే ఉన్నాయి. ఒక మండలంలోని గ్రామ వివరాలు, మరో మండలంలో కన్పిస్తున్నాయి. ఉదాహరణకు యాదాద్రి జిల్లా మోత్కూరు మండలంలోని దాచారం, పక్క మండలమైన అడ్డగూడూరులో కన్పిస్తోంది. దీంతో ఆ రైతులకు సంబంధించి ఫార్మర్ రిజిస్ట్రీ విషయంలో ఇబ్బందులు కలుగుతున్నాయి.

20.5 శాతం ఐడీలు క్రియేట్

ఈ ఏడాది జనవరి వరకు భూ భారతి పోర్టల్లోని వివరాల ప్రకారం యాదాద్రి జిల్లాలో 2,81,086 పట్టదారు పాస్బుక్స్ ఉన్నాయి. నల్గొండలో 5,54,347, సూర్యాపేటలో 3,03,767 ఉన్నాయి. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 11,39,200 పట్టాదారు పాస్బుక్స్ ఉన్నాయి. ఈ పాస్బుక్స్లో 2,33,347 యూనిక్ ఐడీలు క్రియేట్ అయ్యాయి. మొత్తంగా నెల రోజులుగా సాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ఉమ్మడి జిల్లాలో 20.5 శాతం ఐడీలు మాత్రమే క్రియేట్అయ్యాయి.

కార్డులు ఎలా..?

ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా యూనిక్ ఐడి క్రియేట్ చేస్తున్నా.. కార్డు విషయంలో స్పష్టత లేకుండా పోయింది. కార్డు ఎప్పుడు ఇస్తారు. పోస్టు ద్వారా వస్తుందా అంటూ రైతులు వేస్తున్న ప్రశ్నకు ఏఈఓలు సమాధానం చెప్పలేక పోతున్నారు. ఇప్పటి వరకు తాము ఐడీ మాత్రమే క్రియేట్ చేస్తున్నామని అగ్రికల్చర్ ఆఫీసర్ ఒకరు తెలిపారు. రానున్న రోజుల్లో మీ సేవా సెంటర్లకు లాగిన్ ఇవ్వడానికి డిపార్టుమెంటు ఆలోచన చేస్తున్నదని, అదే జరిగితే కార్డులు మీ సేవ నుంచి ఇస్తారని చెప్పారు. పట్టాదారు పాస్బుక్స్ సంఖ్య, యూనిక్ ఐడీ పొందిన రైతుల సంఖ్య జిల్లా పట్టదారు పాస్బుక్స్ ఐడీ పొందిన రైతులు శాతం

## డెత్ సర్టిఫికెట్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

ఉన్నతోద్యోగం చేసి పదవీ విరమణ చేసిన ఒక వ్యక్తి అప్పటివరకు తాను నివసించిన అధికారిక నివాసం నుంచి ఒక కాలనీ లోని తన స్వంత ఇంటిలోకి మారాడు. తాను పెద్ద ఉద్యోగస్తుడినని అహంభావం మెండుగా ఉన్నవాడు. ప్రతిరోజూ ఆ కాలనీ లో ఉన్న పార్క్ లో సాయంత్రపు నడకకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు కనీసం వారివంక చూసేవాడు కూడా కాదు. వారంతా తన స్థాయికి తగినవారు కాదనే భావన అతడికి ఉండేది. ఒకరోజు అతడు పార్క్ లోని బెంచ్ పై కూర్చుని ఉండగా మరో వృద్ధుడు వ్యక్తి వచ్చి పక్కన కూర్చుని సంభాషణ ప్రారంభించాడు. ఈ వ్యక్తి మాత్రం ఎదుటివ్యక్తి చెప్పే మాటలకు ఏమాత్రం విలువ ఇవ్వకుండా తాను నిర్వర్తించిన ఉద్యోగం, తన హోదా, గొప్పతనం గురించి మాత్రమే చెప్పేవాడు. తన వంటి ఉన్నత స్థాయి వ్యక్తి గతిలేక స్వంత ఇల్లు ఉన్నందుకు తప్పక ఈ కాలనీ ఉంటున్నట్లు చెప్పుకున్నాడు. కొన్ని రోజుల పాటు ఇలా కొనసాగింది. ఆ ముసలాయన మాత్రం ఓపిగ్గా వినేవాడు.

ఒక రోజు ఆ వృద్ధుడు నోరు విప్పాడు.

"చూడు నాయనా! విద్యుత్ బల్బులు వెలుగుతున్నంత వరకే వాటికి విలువ, అవి మాడిపోయిన తరువాత అన్నీ ఒకటే. వాటి రూపం, అవి అందించిన వెలుగులు అన్నీ మరుగున పడిపోతాయి. నేను ఈ కాలనీలో ఐదు సంవత్సరాల నుండి నివస్తున్నాను, నేను రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా సేవలు అందించానని ఈ కాలనీలో ఎప్పటిదాకా ఎవ్వరికీ చెప్పలేదు. అంతే .

ఆ అహంభావి మొహంలో రంగులు మారాయి.

ఆ పెద్ద మనిషి కొనసాగించాడు. "నీకు కుడి పక్కన దూరంగా కూర్చుని ఉన్న ఆ వర్మ భారత రైల్వేలో జనరల్ మేనేజర్ గా ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. ఎదురుగా నిలబడి నవ్వుతూ మాట్లాడుతున్న రావు ఆర్మీలో లెఫ్ట్ నెంట్ జనరల్ గా ఉద్యోగ విరమణ చేశారు.ఆ మూలగా తెల్లటి బట్టల్లో ఉన్న శివ ఇస్రో ఛైర్మన్ గా సేవలు అందించారు.ఈ విషయం ఆయన ఎవరితోనూ



చెప్పుకోలేదు. నాకు తెలిసిన విషయం నీకు చెబుతున్నాను"

మాడిపోయిన బల్బ్ లు అన్నీ ఒకే కోవకు చెందినవని ముందే చెప్పాను కదా. జీరో, 10, 20, 40, 60,100 వాట్ల ఏ బల్బ్ అయినా అవి వెలుగుతున్నంత వరకే వాటి ప్రత్యేక విలువ. ఫ్యూజ్ పోయి మాడిపోయిన తరువాత వాటికి చెందిన వాట్, అవి విరజిమ్మిన వెలుగులకు విలువ ఉండదు. అవి మామూలు బల్బ్, ట్యూబు లైట్, లెడ్, సి. ఎఫ్. ఎల్., హాలోజెన్, డెకోరేటివ్ బల్బ్.. ఏది అయినా ఒకే చెత్తబుట్టలో విసిరేస్తాం.అందుకే నీతో సహా మనమందరము మాడిపోయిన బల్బులమే. ఉదయిస్తున్న సూర్యుడు, అస్తమిస్తున్న సూర్యుడు ఒకేలా అందంగా ఉంటారు. అయితే ఉదయిస్తున్న సూర్యుడికి అందరూ నమస్కారం చేస్తారు, పూజలు చేస్తారు. అస్తమిస్తున్న సూర్యుడికి చేయరు కదా! ఈ వాస్తవాన్ని మనం గుర్తించాలి. మనం చేస్తున్న, ఉద్యోగం, హోదా శాశ్వతం కాదని తెలుసుకోవాలి. వాటికి విలువ ఇచ్చి అవే జీవితం అనుకుంటే.. ఏదో ఒక రోజు అవి మనలను వదలి పోతాయనే వాస్తవాన్ని గుర్తించాలి. చదరంగం ఆటలో రాజు, మంత్రి.. వాటి విలువలు ఆ బోర్డు పై ఉన్నంత వరకే.. ఆట ముగిసిన తరువాత అన్నింటినీ ఒకే డబ్బా లో వేసి పెడతాము. ఈ రోజు నేను సంతోషంగా ఉన్నానని భావించు, ముందు ముందు కూడా సంతోషంగా ఉండాలని ఆశించు మన జీవితంలో ఎన్ని సర్టిఫికట్లు పొందినా.. చివరికి అందరూ సాధించే సర్టిఫికెట్ ఒకటే.. అదే డెత్ సర్టిఫికేట్. గౌ.శ్రీ. జస్టిస్ ఎన్.వి.రమణ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి.

# సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14**

తెలంగాణలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 29వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు.

ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడంతో ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంటర్ పరీక్షల్లో తప్పిన కొందరు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైతే.. మరికొందరేమో మార్కులను పెంచుకునేందుకు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాశారు. దీంతో ఇంటర్ సప్లిమెంటరీలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది.

ఇప్పటికే ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఇక ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. ఇంబర్ బోర్డు తాజా ప్రకటన మేరకు జూన్ 16న సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి.

సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించినట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వెల్లడైన తర్వాత అధికారిక వెబ్‌సైట్‌తో పాటు టీవీ9 తెలుగు వెబ్‌సైట్‌లోనూ చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 29 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించారు. మే 29 నుంచి మొదటి విడత మూల్యాంకనం, మే 31 నుంచి రెండో విడత మూల్యాంకనం.. చేపట్టారు. జోసా కౌన్సెలింగ్, ఈఏపీసెట్, నీట్ వంటి ప్రవేశాలకు ఇంటర్ మార్కులు కీలకం కానుండటంతో విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# బీసీలలో ఐక్యత లోపించిందిపార్టీలకు అతీతంగా ఏకం కావాలి టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14**

బీసీలలో ఐక్యత లోపించిందని.. బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బీసీలు ఏకం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నాంపల్లిలో జరిగిన ఓబీసీ పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కేంద్రం తీసుకున్న కుల గణన నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా అభివర్ణించారు. కుల గణనతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోగలిగారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల్లో నుంచి పుట్టిందే కుల సర్వే అన్నారు. చాలా వరకు బీసీలను ఓటు సాధనాలుగానే చూశారని.. మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బీసీలు ఎదిగారు.. సమాజంలో ఎవరి వాట వారికే సిద్ధాంతానికి కట్టుబడి పారదర్శకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వే నిర్వహించిందన్నారు. కుల సర్వేను వ్యతిరేకించిన కేంద్రంలోని బీజేపీ సైతం జనగణనతో పాటు కుల గణన చేపడతామని ప్రకటించింది. ఖర్గే,రాహుల్ గాంధీ సమక్షంలో కుల సర్వే పై దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి 450 పైగా కాంగ్రెస్ ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించామన్నారు. ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆశయం మేరకు కుల సర్వేను శాస్త్రీయ బద్ధంగా నిర్వహించారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేబినెట్ విస్తరణ జరిగిందని.. 68 శాతం మేర పీసీసీ కార్యవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చోటు కల్పించామన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లుతో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని కల్పించగలదని నిరూపించుకుందన్నారు. బీసీ బిల్లుకు చట్ట రూపం కల్పించి రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు బీసీలందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కులాలకు అతీతంగా బీసీ బిల్లు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందుడగు వేసింది. తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెట్పోస్టులను పార్టీ కట్టబెట్టింది. కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటిచింది. కొత్తగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి ముగ్గురికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించింది. తాజాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించారు. దీంతోనే శుక్రవారం గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.

స్థానిక సంస్థల తర్వాతే మండల కాంగ్రెస్ పార్టీ

అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వ నియమకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది. ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే.. పదవులు దక్కని వారు వేరేతర పార్టీలో వెళ్లిపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా... స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్‌అని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్పార్టీ నియమకాలు జోలికి వెళ్లవదద్దని డిసైడ్‌అయిందని ఆ పార్టీ వర్గీయుల సమాచారం.

2017 నుంచి సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి

ఇదిలాఉంటే.. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కో మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేశారు. ప్రస్తుతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్తీసుకున్న నిర్ణయంతో ఆయా జాబితా కాకుండా సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల పేర్లు త్వరగా పేర్లు అందజేయాలని సూచించినట్లు తెలిసింది.

పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవుల పంపిణి సామాజిక న్యాయ పరంగా జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీ మార్గదర్శనంలో "సమాజంలో ఎవరి వాటా వారికే" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపునిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని స్పష్టంగా పేర్కొన్నారు.

గ్రామ స్థాయిలో పకడ్బందీగా

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతలకు సూచించారు. మండల, జిల్లా స్థాయిల కమిటీల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పరిశీలకులు, కో-ఆర్డినేటర్లు నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. "జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాలను తెలంగాణలో విస్తృతంగా, విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇతర రాష్ట్రాలకన్నా ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత మనదేనని పేర్కొన్నారు.

# ముడుపుల మూట మోస్తున్న మొద్దు రాజు అవినీతి ఆలయానికి అర్చకుడు డి.టి

**ప్రభుత్వ స్థలాలని ఆరగించి అరిగించుకో గల బకాసురుడు**
**ప్రభుత్వ స్థలాలతో ఇంద్రజాలం, మహేంద్రజాలం**
**చేయగల మహా ఇంద్రజాలకుడు మధు రాజు**




**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 14**

తిరుపతి జిల్లా ఓజిలి మండలం రెవెన్యూ కార్యాలయంలో పట్టపగలే అవినీతి చీకటిలు కమ్ముకుంటున్నాయి. జాయింట్ కలెక్టర్ కి ఓజీలి మండలంలో జరుగుతున్న అవినీతి కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉంది. మండలంలో ని డిప్యూటీ తహసిల్దార్ త్రాసులో అవినీతి సొమ్మును తూకం వేస్తున్న సరే పట్టించుకోవడం లేదు అంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఓజిలి మండలంలో కలకత్తా, చెన్నై జాతీయ రహదారి ఉంది. జాతీయ రహదారి సమీపంలో ఉన్న భూములు కోట్లు విలువ చేయడంతో అక్కడున్న ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. అక్రమార్కులకు అండగా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చి ప్రభుత్వ భూములను పైసలకి కట్టబెడుతున్నాడు. పక్క మండలం రెవెన్యూ అధికారులకు మీకు మధ్య ఉన్న గండికోట రహస్యం ఏమిటో అంటూ మండల ప్రజలు నోర్లు వెల్లబెట్టుకొని చూస్తున్నారు ఉన్నతాధికారులు ఇలాంటి రహస్యాలను చేదించి అవినీతి అధికారులకు తగిన గుణపాఠం చెప్పాలంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# ఈశ్వర్ అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




**సంగారెడ్డి,జూన్ 14,నివాస్ న్యూస్...**

మేము మీ కళ్ళలో మెరుపును మరియు మేము కలిసి ఉన్నప్పుడు మీకు ఉన్న అందమైన చిరునవ్వును ఇష్టపడతాము. మీరు ఇంకా చాలా పుట్టినరోజులు జరుపుకోవడం చూడటానికి మేము మీ పక్కన ఉండాలనుకుంటున్నాము. సంగారెడ్డి నివాస్ న్యూస్, ఇర్షాన్ నుండి మరియు లక్ష్మణ్ నుండి తెలంగాణ టైమ్స్ న్యూస్ 24 సీఈఓ నుండి శుభాకాంక్షలు

# తెలంగాణలో మిషనరీ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు గౌరవ డాక్టరేట్..!

## ది ఎడ్యువర్సిటీ పౌరస్మృతికి గౌరవ వేదిక..!


CMOF Edu Solutions Private Limited
ISO 9001:2015 Certified

Date : 11-06-2025

పత్రికా ప్రకటన

తెలంగాణలో నూతనముగా ఏర్పాటు చేయబడిన క్రియేటివ్ మైండ్స్ ఒలంపియాడ్ ఫోరం (సియంఒ.ఎఫ్) సంస్థ యొక్క C.E.O. Mr. సయ్యద్ అజాం మరియు డిస్ట్రిక్ట్ ఫ్రాంచైజ్ Mr. అన్సర్ షేక్ గారి అధ్వర్యములో St. Joseph's Public School ప్రిన్సిపాల్ REBECCA R WILLIAMSON గారికి అత్యున్నత పురస్కారమైన గౌరవ డాక్టరేట్ బహుకరించబడింది.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ పార్టనర్ అన్సర్ షేక్, తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ నజీర్ అహ్మద్ గార్లు REBECCA R WILLIAMSON గారికి గౌరవ డాక్టరేట్ మరియు మెమోంటోను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

CMOF సంస్థ గురించి వారి యొక్క సేవా కార్యక్రమాల గురించి సంస్థ యొక్క C.E.O. గారు తెలియజేసినారు. మరియు వారి వెబ్సైట్ www.cmofeduworld.orgను పత్రిక ప్రకటన ద్వారా ఆవిష్కరించారు.

ఇట్లు

CMOF EDU SOLUTIONS PVT. LTD., INDIA

C-37, 12th Floor, Atmaram House, Tolstoy Rd, Barakhamba, New Delhi, Delhi-110001 India
care@cmofeduworld.org
011-69313814
www.cmofeduworld.org

Accredited & Certified by



**హైదరాబాద్ ఎ జూన్ 14 (నివాస్ న్యూస్):**

ఇటీవల న్యూఢిల్లీలో స్థాపితమైన 'ది ఎడ్యువర్సిటీ' (The Eduvarsity) — CMOF EDU SOLUTIONS Pvt. Ltd. ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రఖ్యాత క్రైస్తవ మిషనరీ పాఠశాలల ప్రిన్సిపాళ్ళకు గౌరవ డాక్టరేట్ పట్టాలు అందజేస్తోంది. ఈ కార్యక్రమాన్ని సంస్థ సీఈఓ సయ్యద్ ఆజం నేతృత్వంలో చేపట్టారు. వారి ఉద్దేశం – విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న పాలకులను గుర్తించి, ప్రోత్సహించడమే. ఈ క్రమంలో హైదరాబాద్ కోటీ ప్రాంతంలోని 'సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్' ప్రిన్సిపాల్ డా. రెబక్క ఆర్ విలియంసన్ కి గౌరవ డాక్టరేట్ పట్టభద్రుల గుర్తింపు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెడ్ నజీర్ అహ్మద్ మరియు హైదరాబాద్ జోన్ పార్ట్‌నర్ అంసార్ షేక్ పాల్గొన్నారు.

సీఈఓ సయ్యద్ ఆజం మాట్లాడుతూ..!

"ఇది తొలి అడుగు మాత్రమే. త్వరలోనే మరిన్ని ప్రతిష్టాత్మక పాఠశాలల ప్రిన్సిపాళ్లను గౌరవించనున్నాం. విద్యారంగ అభివృద్ధిలో వారు చేస్తున్న కృషికి ఇది మా హృదయపూర్వక గుర్తింపు," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రైస్తవ మిషనరీ విద్యాసంస్థల స్ఫూర్తిదాయక నేతృత్వాన్ని గుర్తిస్తూ, ది ఎడ్యువర్సిటీ వినూత్న సన్మాన సాంప్రదాయాన్ని ఆవిష్కరించింది. ది ఎడ్యువర్సిటీ ప్రారంభించిన గౌరవ డాక్టరేట్ కార్యక్రమం ద్వారా, తెలంగాణలోని క్రైస్తవ మిషనరీ పాఠశాలల విద్యా నాయకులను గుర్తించి ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశ్యం. మొదటి గా సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. రెబక్కకు గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది. విద్యా సేవలకు గౌరవం – మార్గదర్శకులకు సన్మానం.

# నేడు మరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14**

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు ప్రభాకర్ రావు నేడు(శనివారం) మరోసారి సిట్ విచారణకు హాజరుకానున్నారు. శుక్రవారం మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును విచారించిన సిట్ కీలక విషయాలు రాబట్టింది. ప్రభాకర్రావు ఆదేశాలతో బీజేపీ నేతలే టార్గెట్గా ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు సిట్ విచారణలో ప్రణీత్ రావు వెల్లడించారు. ఉపఎన్నికల సమయంలో బీజేపీ ఎంపీ ధర్మపురి అర్విండ్ సహా 200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్టు ఒప్పుకున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్14**

బాధితులకు డిపాజిట్లను తిరిగి చెల్లిస్తున్న ఈడీ కర్నాటక, తెలంగాణ, ఏపీ, ఒడిశాలో బాధితులు 19 లక్షల మంది మోసపోయినట్టు గుర్తించిన ఈడీ అగ్రిగోల్డ్ స్కాంలో ఇప్పటికే 33 మందిపై చార్జిషీట్ 4,141 కోట్లు విలువైన ఆస్తులను అటాచ్ చేసి, 3,339 కోట్ల విలువైన ఆస్తులను (ప్రస్తుతం వీటి మార్కెట్ విలువ 6వేల కోట్లు) బాధితులకు చెల్లిస్తున్న ఈడీ వెయ్యి కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులను పునరుద్ధరించిన ఈడీ. బాధితుల నుంచి రూ.6,600 కోట్లకు పైగా వసూలు చేసి మోసం చేసిన అగ్రిగోల్డ్.

# తమిళనాడులో బలవంతపు అప్పు వసూళ్ల కు కఠిన శిక్ష.

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూన్ 14 తమిళనాడులో బలవంతంగా అప్పు వసూలు చేసే బిల్లుకు గవర్నర్ R.N. రవి ఆమోదం తెలిపారు. రుణసంస్థలు బెదిరించి అప్పులు వసూలు చేస్తే లేదా ఆస్తులు స్వాధీనం చేసుకుంటే 5 ఏళ్ల జైలుశిక్ష, రూ.5 లక్షల జరిమానా విధించనున్నారు. రుణగ్రహీత బలవన్మరణానికి కారణమైతే బెయిల్ లభించని విధంగా కేసు నమోదు అవుతుంది.



# పిడుగుపాటుకు అదిలాబాద్ జిల్లాలో ఆరుగురు రైతులు మృతి



అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 14

పొలంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా పిడుగులు పడడంతో 6 గురు రైతులు మృతి చెందగా, 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం పిప్రి గ్రామంలో 13 మంది రైతులు పొలంలో విత్తనాలు వేస్తుండగా అకస్మాత్తుగా వర్షం పడడంతో సమీపంలోని గుడిసెలో తలదాచుకున్న రైతులు ఇదే సమయంలో గుడిసెపై పిడుగు పడడంతో పెందూరు మాధవరావు (43), పెందూరు సుజాత (17), సిడాం రాంభాయి (40), మంగం భీంభాయి (30) అనే నలుగురు రైతులు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన మరో తొమ్మిది మంది రైతులు అదిలాబాద్ జిల్లా బేల మండలం సోన్ కాస్ గ్రామానికి చెందిన కోవ సునీత (40), సాంగిడి గ్రామానికి చెందిన గేడం నందిని (39) అనే ఇద్దరు రైతులు సైతం పొలంలో పనులు చేస్తుండగా పిడుగుపాటుకు మృతి చెందగా, గాయాలపాలైన మరో ముగ్గురు రైతులు

# తల్లికి వందనం పథకంపై ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో మంత్రి నారా లోకేష్ సమీక్ష

## పాల్గొన్న జీఎస్ డబ్ల్యూఎస్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 14

ఉండవల్లిః కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా గురువారం నుంచి ప్రారంభించిన బాబు సూపర్ సిక్స్ హామీ తల్లికి వందనం పథకం అమలుజరుగుతున్న తీరుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ, జీఎస్ డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది తల్లుల అకౌంట్ లలో నిధుల జమ అయ్యాయో వివరాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆర్బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్ యాక్టివ్ గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు మెసేజ్ లు పంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా అకౌంట్ లో జమచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడతో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, కమిషనర్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై కీలక అప్డేట్

## స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

# గద్దర్ ఫౌండేషన్‌కు రూ.3 కోట్లు మంజూరు

## గద్దర్ జయంతి వేడుకల్లో ఫౌండేషన్‌కు భాగస్వామ్యం



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 14

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆలోచనలు, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గానూ గద్దర్ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఫౌండేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తామని గతంలో జరిగిన గద్దర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక రంగంపై తనదైన ముద్ర వేసిన గద్దర్ సేవలకు గుర్తింపుగా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోంది. ఇక ముందు గద్దర్ జయంతి వేడుకల కార్యక్రమాల నిర్వహణలోనూ గద్దర్ ఫౌండేషన్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ మరో ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది.

# ఫీజుల దందాకు చెక్.. ఇంజినీరింగ్ కాలేజీలపై సీఎం రేవంత్ రెడ్డి కొరడా

**ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం**
**ప్రతిసారీ ఫీజులు పెంచడంపై అధికారులను ప్రశ్నించిన ముఖ్యమంత్రి**
**ఫీజుల ఖరారుపై లోతైన, శాస్త్రీయ అధ్యయనం చేయాలని ఆదేశం**
**గత ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపైనా ఆరా తీసిన సీఎం**
**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టంపై సీఎం సానుకూలత**
**జులైలో కౌన్సెలింగ్, నెలరోజుల్లో ఫీజుల ఖరారుపై నెలకొన్న సందిగ్ధత**




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో తరచూ ఫీజులు పెంచుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇలాగే ఫీజులు పెరుగుతూ పోతే భవిష్యత్తులో కన్వీనర్ కోటా సీట్లలో చేరేందుకు కూడా విద్యార్థులు వెనుకాడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది.

రాబోయే మూడేళ్ల (2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలు) కాలానికి ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజులను ఖరారు చేసేందుకు అధికారులు రూపొందించిన నివేదికను సీఎంకు సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం ఫీజుల పెంపునకు అనుసరిస్తున్న ప్రామాణికత ఏమిటని అధికారులను రేవంత్‌రెడ్డి ప్రశ్నించినట్లు సమాచారం. “ప్రతిసారీ ఫీజులు ఎందుకు పెంచుతున్నారు? కళాశాలలు అందిస్తున్న విద్యా నాణ్యత ఏ స్థాయిలో ఉంది? యాజమాన్యాలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా?” వంటి అంశాలపై ఆయన ఆరా తీశారు. ఫీజుల ఖరారు విషయంలో ఆలస్యమైనా పర్వాలేదని, మరింత లోతుగా, శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.

గతంలో, 2016 విద్యా సంవత్సరంలో, నాటి ప్రభుత్వం 40 విజిలెన్స్ బృందాలను ఇంజినీరింగ్ కళాశాలలకు పంపి, రికార్డులను తనిఖీ చేయించిందని సీఎం గుర్తుచేశారు. ఆ విజిలెన్స్ నివేదికలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయని, వాటి ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను కూడా ఆయన అధికారుల నుంచి కోరినట్లు సమాచారం. ఈ చర్చ సందర్భంగా, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశాన్ని అధికారులు ప్రస్తావించగా, ఇంజినీరింగ్ విద్య తరహాలోనే పాఠశాలల ఫీజుల నియంత్రణకు కూడా ఒక సమగ్రమైన చట్టం తీసుకువద్దామని, దీనిపై కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్టు తెలిసింది.

నెల రోజుల్లో ఫీజుల ఖరారు సాధ్యమేనా?

రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ సీట్ల భర్తీ ప్రక్రియ జులై మొదటి లేదా రెండో వారంలో ప్రారంభం కావాల్సి ఉంది. అప్పటికల్లా ప్రభుత్వం కొత్త ఫీజులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేయాలి. అయితే, ఫీజుల ఖరారుపై మరింత సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించిన నేపథ్యంలో మిగిలిన నెల రోజుల వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తవుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా కొత్త ఫీజులను సకాలంలో ఖరారు చేయని సందర్భాల్లో, పాత ఫీజులనే వసూలు చేసి, కొత్త ఫీజులు ఖరారైన తర్వాత వ్యత్యాసాన్ని సర్దుబాటు చేసుకునేలా కళాశాలలకు అనుమతిచ్చారు. ఈసారి కూడా అదే విధానాన్ని అనుసరిస్తారా, లేక ఈ సంవత్సరానికి ఫీజుల పెంపును వాయిదా వేస్తారా అనేది తేలాల్సి ఉంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అరకొరగా విద్యార్థి మిత్ర కిట్లు

కాకినాడ ప్రతినిధి ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున్ణ ప్రారంభం అయ్యాయి. పాఠశాలలు తెరిచిన రోజునే 'విద్యార్థి మిత్ర' కిట్లను పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని ఒక పక్క ప్రభుత్వం, మరోవైపు అధికారులు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్ర స్థాయిలో అన్నీ ఇంకా చేరుకోలేదు. ఈ కిట్లలో పలు వస్తువులు ఇంకా జిల్లాకు రాలేదు. కాకినాడ జిల్లాలో 1283 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 1,37,337 మంది విద్యార్థులు చదువుతున్నారు. సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర (ఎస్ఆర్ కెవిఎం) కిట్‌లో నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, బెల్ట్, ఒక జత షూస్, రెండు జతల సాక్స్, డిక్షనరీ, మూడు జతల యూనిఫాం, బ్యాగు ఇస్తున్నారు. కుట్టించుకునేందుకు కుట్టి కూలీ ఇస్తారు. వేసవి సెలవుల్లోనే ఈ కిట్లను పాఠశాలలు తెరిచే రోజునే విద్యార్థులకు పంపిణీ చేస్తారు. అందుకు తగ్గట్టు అధికారులు అన్ని పాఠశాలలకూ వీటిని అందించాలి. కానీ ఆచరణలో పూర్తిస్థాయిలో సామగ్రి చేరుకోలేదు.

# “అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాదం..!

## తక్షణమే స్పందించిన టాటా గ్రూప్..!



న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 14:

భారత దేశ వైమానిక చరిత్రలోనే అతిపెద్దదిగా నిలిచిన అహ్మదాబాద్ విమాన ప్రమాదం దేశాన్ని కన్నీటి పాలజేసింది. ఈ ఘటనలో 282 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ ప్రకటించిన ఆర్థిక సాయం పట్ల దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

“ప్రతీ మృతుని కుటుంబానికి ?1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా సంస్థ పెద్ద మనసును చాటింది. ఇది మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం.” అని తెలిపారు.

అతని ప్రకటనలో కొన్ని ముఖ్యాంశాలు ఇవే:

జె మెడికల్ కాలేజీకి తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం..!

ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైన బి జే మెడికల్ కాలేజీ హాస్పిటల్ భవనాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని టాటా గ్రూప్ ప్రకటించినది మంచి నిర్ణయమని పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు.

“విద్యార్థుల కలల్ని కాపాడే హాస్పిటల్ మళ్లీ నిలదొక్కుకోవడం అనివార్యం,” అన్నారు.

వైద్య విద్యార్థుల మృతి – దేశానికి తీరని లోటు

ఈ ప్రమాదంలో దురదృష్టవశాత్తు 20 మంది మెడికల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా18 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని విశ్లేషకుల అంచనా,వారి కుటుంబాలను, ప్రయాణికుల కుటుంబాలను ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నాగర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు వెంటనే పరామర్శించిన విషయం ప్రస్తావిస్తూ పిట్టా శ్రీనివాసరెడ్డి ఈ విధంగా స్పందించారు:

“ఇది ఓ బాధాకరమైన సంఘటన. బాధితులకు వెంటనే వైద్యసహాయం, సహాయం అందించడంలో కేంద్రం చూపిన స్పందన ప్రశంసనీయం.”

ఎయిర్ ఇండియా ప్రకటన మరో సానుభూతి చర్య

ప్రమాద బాధితుల కుటుంబాలకు ఎయిర్ ఇండియా తరఫున ?25 లక్షల పరిహారం ప్రకటించడం పట్ల పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

“ప్రాణం తిరిగిరాదు కానీ బాధిత కుటుంబాలకు తక్షణ ఉపశమనం కలిగించాల్సిన అవసరాన్ని ఎయిర్ ఇండియా అర్థం చేసుకుంది.”

ఉగ్ర కుట్ర కోణం – సాంకేతిక విచారణకు పిలుపు

ఈ ప్రమాదం వెనుక ఉగ్రవాద కుట్ర కోణం ఉందన్న అనుమానాలు దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న నేపథ్యంలో, శ్రీనివాసరెడ్డి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు:

“ఈ ప్రమాదంపై సైంటిఫిక్, టెక్నికల్ స్థాయిలో నిపుణుల విచారణ చేపట్టాలి. ఎయిర్ ఇండియా, %ణ+జూ%, రక్షణ నిపుణుల ద్వారా లోతుగా దర్యాప్తు జరిపించి కుట్రలను వెలుగులోకి తేయాలి.”

ఒక్క ఊపిరితో బ్రతికిన రమేష్ విష్వాస్ – దైవ లీలా!

ఈ ఘోర ప్రమాదంలో ఒక్కరే బతికి బయటపడ్డ రమేష్ విష్వాస్ గురించి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ:

“ఈ విషయం దేవుడి తలంపుగా భావించాలి. ఇది మానవ శక్తికి అందని దైవ లీలా.”

ఈ అఘాయిత్య ఘటన పట్ల బాధితులకు తగిన న్యాయం, అండ, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, మానవీయ విలువల్ని ముందుకు నడిపించాల్సిన సమయం వచ్చిందని పిట్టా శ్రీనివాసరెడ్డి చెప్పారు. “ఇది కేవలం ఒక విమాన ప్రమాదం కాదు ఇది ప్రభుత్వ ప్రతిస్పందన, కార్పొరేట్ మానవతా మాధుర్యానికి పరీక్షాక్షణం,” అన్నారు.

ఈ ప్రమాదంలో ప్రభుత్వ స్పందన వేగంగా ఉండటం విశేషం.

టాటా గ్రూప్ మానవీయతకు ఇది ఒక చిహ్నం.

అనుమానాస్పద కోణాలు ఉన్న నేపథ్యంలో, పారదర్శక విచారణ అత్యవసరం. బాధిత విద్యార్థుల జీవితాలు వ్యర్థం కాకూడదని, వాటిని స్మరిస్తూ మెడికల్ విద్యలో భద్రతా ప్రమాణాలు మరింతగా పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఘోర ప్రమాదం దేశాన్ని కలచివేసింది. ఇప్పుడు ప్రభుత్వాలకూ, కార్పొరేట్ రంగానికీ బాధితుల పట్ల సమగ్రంగా స్పందించే నైతిక బాధ్యత ఉంది. ప్రాణాలు తిరిగిరావు కానీ, న్యాయం మాత్రం తిరిగి చెలామణి కావాలి!

# తెలంగాణలో విద్యాశాఖ మంత్రి జాడ ఎక్కడ..?

**సమస్యల నిలయంగా మారుతున్న విద్యాశాఖ వ్యవస్థ..!**
**“విద్యాశాఖలో ఎంఈఓలకు పదోన్నతుల ఊసే లేదు !”**
**రెండు దశాబ్దాల సేవ! అయినా 'కులం' ఒకటే అడ్డంకి..!**
**మేధస్సును కులపు గదిలో బంధిస్తున్న పాలన - ప్రజాస్వామ్యంపై మచ్చ!**
**చుంచు కుమార్ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు**

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 14:



“బోధించడమే జీవితం చేసినవాడు – ఇప్పుడు జీవితం నేర్పుతోందో ఘోరమైన పాఠం- శ్రీశ్రీ

ఎంఈఓలకు న్యాయం లేని విద్యాశాఖ

2005లో నియమితులైన ఎన్నో మండల విద్యాధికారులు (MEOs) - ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందినవారు నేటికి 20 సంవత్సరాల నిరంతర సేవ పూర్తి చేశారు. శుభ్రమైన సేవా రికార్డు, నెగటివ్ రిమార్క్ ఏమాత్రం లేదు. కానీ పదోన్నతి ఒక్కటీ లేదు! కారణం? అధికారికంగా చెప్పలేని, కానీ అందరికీ తెలిసిన సత్యం – కులం. పారదర్శక పాలన పేరుతో కొనసాగుతున్న బానిసత్వ వ్యవస్థ ! చుంచు కుమార్ ఆవేదన:

“ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారుల ఎదుగుదల కార్పొరేట్ విద్య లాబీల అధికారం మీద భయం పుట్టిస్తోంది.”

“పదోన్నతులు ఆపేయడమంటే ఇది పరిపాలనా వ్యవస్థ కాదు, కులాధిపత్యానికి ఉన్నత పదవి లభ్యమయ్యే లీజు కదా?”

ప్రజా ధర్మ పార్టీ డిమాండ్లు:

1అర్హత ఉన్న ప్రతి ఎంఈఓకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలి.

22005 – 2025 మధ్య కుల ఆధారిత వివక్షపై ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.

3కుల, మత రహిత పారదర్శక పదోన్నతి విధానం రూపొందించాలి.

4వివక్షకు బాధ్యులైన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.

5ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణ హస్తక్షేపం చేయాలి.

ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదు!

ఇది సామాజిక న్యాయ పోరాటం

ప్రజా విద్యను కార్పొరేట్ యాజమాన్యం నుండి రక్షించే పోరాటం

దట్టించిన కుల వివక్షను ఛేదించేందుకు ఆవిర్భవిస్తున్న ప్రజల ఉద్యమం

ప్రభుత్వానికి సమాజం వేసే ప్రశ్నలు:

“నైతికంగా, విద్యతో ఎదిగిన ఉద్యోగికి పదోన్నతులు నిరాకరిస్తే – ఇది ప్రజాస్వామ్యమా? లేక అంతర్గతంగా కొనసాగుతున్న కుల రాజ్యమా?” “రాజ్యాంగ హక్కులు కలిగిన ఉద్యోగికి న్యాయం లభించకపోతే సామాన్య పౌరునికి ఆశ ఏముంటుంది?”

ప్రతిస్పందన రాకపోతే ఉద్యమమే మార్గం!

ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా ధర్మ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తుంది.

ఇది కేవలం పార్టీ పోరాటం కాదు ప్రజల హక్కుల కోసం జరిగే యుద్ధం!

శ్రీశ్రీ పదాలను స్ఫూర్తిగా మార్చుకుంటూ

“న్యాయం అమ్మకానికి కాదు,
బ్రాహ్మణులే బుద్ధిజీవులైతే,
న్యాయం లేఖల్లో కాదు రక్తంలో రాయాలి!”

ఇప్పుడు ప్రజలే న్యాయానికి మార్గం చూపాలి

పదోన్నతుల్లో కుల వివక్షకు వ్యతిరేకంగా రాష్ట్రం మొత్తం గట్టిగా అరిచాలి!

ఈ నివేదిక ఓ సామాజిక చైతన్యానికి మూలధ్వని కావాలి.

న్యాయం కులానికి మించి నిలవాలి.

మేధా ఆధారంగా వ్యవస్థ నడవాలి.

# బిహార్ ఎన్నికల్లో ఒంటరిగా ఆప్ పోటీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

ఇండి కూటమికి ఆప్ మరోసారి షాక్ ఇచ్చింది. మరికొద్ది రోజుల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమని ప్రకటించింది. 243 స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు బిహార్ ఆప్ చీఫ్ రాకేశ్ కుమార్ వెల్లడించారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆప్ సైలెంట్ గా ఉంది. అయితే ఇటీవలే బిహార్ ఎన్నికల కోసం పార్టీ అధినాయకత్వం వ్యూహాలు రచించినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ పబ్లలో గంజాయి హల్ చల్ నలుగురు అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

హైదరాబాద్లో గచ్చిబౌలి, మాదాపూర్లోని పబ్లపై ఎస్వీటీ పోలీసులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్లబ్ రఫ్, ఫ్రూట్ హౌస్ పబ్లలో గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంమే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు.

# కేటీఆర్కు బిగ్ షాక్ మరో కేసు నమోదు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై మరో కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యాఖ్యానించిన కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని వెంకట్ కోరారు.

# ఏ.ఐ సాయం వేగంగా వెంకన్న దర్శనభాగ్యం

## ఏ ఐ.సాయంతో తిరుమల కొండపై శ్రీవారి



తిరుమల నివాస్ న్యూస్ జూన్ 14

దర్శనాన్ని గంటలోపే పూర్తి చేసుకునేలా సన్నాహాలు చేస్తున్నామని టిటిడి చైర్మన్ బి. ఆర్. నాయుడు వెల్లడించారు. చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన తరువాత తిరుమల కొండపై భారీగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో టిటిడి రూపురేఖలు మరింతగా మార్చేస్తామన్నారు. ఆయన బెంగళూరు నగరంలో తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన వ్యాఖ్యానించారు.

# త్వరలో అందుబాటులోకి రానున్న రాజమండ్రి - ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవే



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 14

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నిర్మిస్తున్న కొత్త రహదారి. ఇది ఖమ్మం జిల్లా దేవరపల్లి నుండి ప్రారంభమై, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మీదుగా ఖమ్మం వరకు, అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లుతుంది. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే, హైదరాబాద్ నుండి విశాఖపట్నం మధ్య 125 కి.మీ దూరం తగ్గుతుంది

# రోగికి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన రమణారావు.



అమలాపురం. నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14,అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అందించారు .గుడ్ సీడ్ ఫౌండేషన్, మిరాకిల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాకినాడ కు చెందిన గుత్తుర్తి సుగుణ రాణి కి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించారు.ఆర్థిక ఇబ్బందులతో ఉన్న సుగుణరాణి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా సుగుణరాణి కి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఆమె బంధువులు నవీన్ కు అందజేశారు. ఆక్సిజన్ కాన్సం ట్రేటర్ ను అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు కు సుగుణరాణి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముత్తాబత్తుల గణేష్, ముత్తాబత్తుల రవి, జల్లి గోపి,జల్లి సురేంద్ర,ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్,విప్పర్తి రమేష్, బల్లా చినరాజా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత వరప్రసాద్ కు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో సన్మానం...



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14,ప్రపంచ రక్త దాన దాతల దినోత్సవము సందర్భంగా కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావుని శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భముగా చిన్ని వరప్రసాదరావు మాట్లాడుతూ దానాల్లో రక్తదానం చాలా గొప్పదని సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం క్యాంప్ నిర్వహించి సుమారు 100 యూనిట్ల రక్తం సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేస్తామని దీని ద్వారా నిరుపేదలకు ఉపయోగపడేలాగా ప్రభుత్వ డాక్టర్లు ఉపయోగిస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.రక్తదానం గురించి బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ అవార్డు రావడానికి తన వెనుక ఉండి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించిన బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందుకు,బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు కు,రైల్వే యూనియన్ నాయకులు ముక్కు మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి సేవలో డిప్యూటి కమిషనర్....

సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కాకినాడ డి ఎల్ వి రమేష్ బాబు దర్శించి దర్శించుకొన్నారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చకస్వాములు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , ప్రధాన అర్చక శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో వేదాశీర్వచనం అందించి, అసిస్టెంట్ కమీషనర్ ఎం కే టి ఎం విప్రసాద్ చేతుల మీదగా శ్రీ స్వామివారి ప్రసాదం అందజేసారు.

# గోనెపూడికి మంచినీటిని అందిస్తా.

## వైయస్సార్సీపి భూస్థాపితం అయ్యింది. కోలుకునే పరిస్థితి లేదు: శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ

## తల్లికి వందనం పథకంలో గోనెపూడి లో రూ. 69 లక్షల లబ్ధి.





నరసారావు పేట నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14గోనెపూడి బడుగు వర్గాలు అధికంగా ఉన్న గ్రామమని, ఇక్కడ మంచినీటిని సమస్యను తీరుస్తానని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట ఇచ్చారు. శనివారం రాత్రి జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన స్థానికులతో కలిసి గ్రామ సమస్యలు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లులందరి కళ్ళల్లో ఆనందం, ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు... తల్లికి వందనంతో మీ ఖాతాలో డబ్బులు వేయడమే ఈ సంతోషాలకు కారణమన్నారు. ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా... వైసిపి వాళ్ళు విమర్శిస్తూనే ఉన్నారనారు. వారిని గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆ పార్టీ భూస్థాపితమైందని, కోలుకునే పరిస్థితి లేదని విమర్శించారు. తల్లికి వందనం ద్వారా ఒక్క గోనెపూడి గ్రామంలోనే రూ. 69 లక్షల నగదు లబ్ధిదారుల ఖాతాలో జమైందన్నారు. ఈ నెల 20న అన్నదాత, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ అమల్లో ఇచ్చిన మాట తప్పేది లేదని, హామీలన్నీ అమలు చేస్తామన్నారు. పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేందుకు కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,తదితరులు ఉన్నారు

# యోగాతో శ్వాస శక్తి ప్రశాంతతత కలుగుతుంది డాక్టర్ ఆర్ శ్రీనువాస్





బెల్లంకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14 బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం సచివాలయం నందు శ్రీను నాయక్ ఎంపీడీవో బాలసుందర్రావు ఎంఈఓ ఆధ్వర్యంలో యోగా శిబిరం నిర్వహించడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ యోగా అందరు చేయాలని యోగా నియమాలు అందరు పాటించాలని తెలియపరిచారు ఎంఈఓ మాట్లాడుతూ యోగాతో చాలా లాభాలు ఉన్నాయి కావున అందరూ యోగ చేయాలని యోగా చేస్తే దీర్ఘాయుష్ గా ఉంటారని తెలియపరిచారు ఈ సందర్భంగా మండల యోగ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలి ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ సాకారమే యోగేంద్ర 2025 అంతిమ లక్ష్యం అని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని తెలియపరిచారు మానసిక ఒత్తిడిలను జయించే ప్రక్రియ యోగాసనాలని యోగా ద్వారా శారీరక మానసిక ఒత్తిడి లను ఎదుర్కొనే శక్తి లభిస్తుందని యోగాసనాలు చేయటం వలన నిత్యం ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవించవచ్చునని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటగిరి రెడ్డి యు ఓ పి ఆర్ డి యోగా టీచర్లు కోటేశ్వరమ్మ మాస్టర్ ట్రైనర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు సచివాలయ సిబ్బంది అంగన్వాడి టీచర్లు పి హెచ్ సి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# యోగాతో మన శరీరంలో ఉన్న బలహీనతలన్నీ తొలగిపోతాయి ఎంపీడీవో జీవి సత్యనారాయణ..





రాజుపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14 రాజుపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయం నందు ఆధ్వర్యంలో యోగా శిబిరం నిర్వహించడం జరిగింది ఎంపీడీవో జీవి సత్యనారాయణమాట్లాడుతూ అందరూ యోగ చేయాలని మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగం కావాలి ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ సాకారమే యోగేంద్ర 2025 అంతిమ లక్ష్యం అని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని తెలిపారు మానసిక ఒత్తిడిలను జయించే ప్రక్రియ యోగాసనాలని యోగా ద్వారా శారీరక మానసిక ఒత్తిడి లను ఎదుర్కొనే శక్తి లభిస్తుందని యోగాసనాలు చేయటం వలన నిత్యం ప్రశాంతంగా ఆరోగ్యంగా జీవించవచ్చునని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సచివాల సిబ్బందిగ్రామస్తులు పాల్గొన్నారు

# కోర్టు భవనాలు బాపట్లలో ఉండేలా చర్యలు : కలెక్టర్



బాపట్ల:నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14, జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్లనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఇందిరా నగర్లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పొందుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.

# యోగా ధ్యానంతో మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట.నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14, యోగ ధ్యానం వలన మానసిక ప్రశాంతత కలిగి ఆరోగ్యం గా ఉంటారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శనివారం మండపేట బాబు అండ్ బాబు కన్వర్షన్ ఆవరణలో మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగాభ్యాసం ట్రయిల్ రన్ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ సాధన చేస్తే వ్యాధులు దరి చేరవన్నారు. ఆధునిక కాలంలో వత్తిడి పెరిగి పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. యోగా తో పాటు సరైన ఆహార అలవాట్లు చేసుకోవాలని కోరారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ యోగా ద్వారా జీవన విధానం లో పెను మార్పులు వస్తాయన్నారు. మానసిక వత్తిడి దూరం కావాలంటే యోగ ఆసనాలు వేయడం ఒక్కటే మార్గమన్నారు. మునిసిపల్ కమీషనర్ టివి రంగారావు మాట్లాడుతూ సత్యసాయి ధ్యానమండలి విజయవాడ రఘు, తిరుపతిరాజు,లు యోగ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్ని వార్డు సచివాలయల్లో వార్డులలో సచివాలయ సిబ్బందితో ఈ యోగా ట్రయల్ రన్




నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా,సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు. ఫోటో రైటప్. మండపేటలో యోగా ధ్యానంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ళ

# నీట్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

విజయనగరం.నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14, బొబ్బిలి : శనివారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించారు. విజయనగరానికి చెందిన పలువురు విద్యార్థులు శ్రీచైతన్య కళాశాలలో చదువుకొని ఆలిండియాలో ర్యాంకులు సాధించారు. పిన్నింటి వింధ్యహాసిని 404 ర్యాంక్, యు.సాయి శిరీష 440, ఎం.ఈశ్వర్ తేజ 463, ఎం.సంజన 503, పి.లావణ్య శ్రీ 507, ఎన్.అక్షయ 528, కె.నిధి 642 ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైతన్య విద్యాసంస్థల ఎజిఎం నర్సునాయుడు, జోనల్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్, ఎఒ మధుసూదనరావు, ప్రిన్సిపాల్ రాంబాబు, రామచంద్రరావు, జోగినాయుడు అభినందించారు. చీపురుపల్లికి చెందిన రోహిత్ ధనుక ఆలిండియా 6,918వ ర్యాంకు సాధించాడు. రోహిత్ విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్నాడు. ఈయన తండ్రి దిలీప్ ధనుక చీపురుపల్లిలో ట్రేడర్స్ బిజినెస్ చేస్తుంటారు. చీపురుపల్లికి చెందిన గవిడి లిఖిత 13,997వ ర్యాంకు సాధించింది. లిఖిత విశాఖపట్నంలోని శ్రీ విశ్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకుంది. లిఖిత తండ్రి గవిడి నాగరాజు చీపురుపల్లి కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. తల్లి భారతి చీపురుపల్లిలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. బొబ్బిలి పట్టణంలోని మెహర్ కాలనీకి చెందిన మర్రాపు జయదీప్ నీట్‌లో 672వ ర్యాంకు సాధించాడు. విజయవాడ శ్రీచైతన్య కళాశాలలో చదువుతున్నాడు. ఒబిసి కేటగిరీలో 183వ ర్యాంకు పొందాడు. జయదీప్ తండ్రి రామకృష్ణ హెచ్‌ఎంగా ఉద్యోగ విరమణ పొందగా, తల్లి శోభారాణి తామరఖండి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి పిజిలో స్పెషలైజేషన్ చేస్తానని జయదీప్ చెప్పాడు.తాళ్లబురిడి విద్యార్థులకు నీట్ ర్యాంకులుపార్వతీపురంరూరల్ : మండలంలోని తాళ్లబురిడి గ్రామానికి చెందిన విద్యార్థులు శనివారం విడుదలైన నీట్ ఎంబిబిఎస్ ఫలితాల్లో ర్యాంకులు సాధించారు.



గ్రామానికి చెందిన దాసరి వెంకటరమణ, రామలక్ష్మిల కుమార్తె దాసరి జాహ్నవి ఆలిండియా 358 ఒబిసి 90 ర్యాంకు సాధించింది. ఇదే గ్రామానికి చెందిన రామకృష్ణ, జానకి కుమారుడు అభిరామ్ ఆలిండియా ర్యాంకు 2787, ఒబిసి 996 ర్యాంకులు సాధించారు. జాహ్నవి తండ్రి ఉద్యోగరీత్యా ఒడిశాలో పనిచేస్తుండగా ఆమె విశాఖపట్నంలో చదువుకుంది. అభిరామ్ తల్లిదండ్రులు పార్వతీపురం పట్టణంలో కార్పెంటరీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇరువురికి ర్యాంకులు రావడం పట్ల గ్రామానికి చెందిన పెద్దలు, విద్యావేత్తలు వారి బంధువులు అభినందనలు తెలియజేస్తున్నారు.యశస్వినికి 646వ ర్యాంకుకొమరాడ : నేటి పరీక్ష ఫలితాల్లో కొమరాడ విద్యార్థిని నీరస యశస్విని మంచి ర్యాంకుతో సత్తా చాటారు. యశస్విని నీట్‌లో ఆలిండియా 646 ర్యాంకు, ఒబిసి కోటాలో 176 ర్యాంక్ సాధించింది.కొమరాడకు చెందిన యశస్విని తండ్రి నీరస శ్రీనివాసరావు పార్వతీపురం మండలం ఎంఆర్‌నగరం హై స్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. యశస్విని మంచి ర్యాంకు సాధించడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలకండి :సూపర్డెంట్ శ్రీకాంత్

చీరాల :నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14, ప్రజలందరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని వైద్య నిపుణులు పిలుపునిచ్చారు. చీరాల ఏరియా వైద్యశాల సూపర్డెంట్ శ్రీకాంత్, డాక్టర్ సెల్వరాజ్‌ల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలకు రక్తం అవసరం పడుతుందని ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు, ప్రసవ సంబంధిత సమస్యలు, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరం అన్నారు. రక్తదానం చేయడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని




అధ్యయనాలు సూచిస్తున్నాయని వివరించారు. 18 నుండి 65 సంవత్సరాల మధ్య ఉన్న అందరూ రక్తదానం చేయవచ్చన్నారు. ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎందరికో ప్రాణదాతలుగా నిలవాలన్నారు. అనంతరం ఏరా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా స్థానిక ఏరియా వైద్యశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ గడియారం చేరుకొని ముగిసింది. ఈ ర్యాలీలో ముందుగా రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాదికి రెండు వందల రోజులు పని కల్పించాలి : వ్యవసాయ కార్మిక సంఘం

ప్రకాశం : నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 14,ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెరిదేపి గ్రామంలో ఉపాధి కూలీలు పని వద్దకు వెళ్లి వారి యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధి కూలీలకు వేతనాలు 15 రోజుల లోపల ఇవ్వాలని.. ఆ తర్వాత వడ్డీతో కలిపి ఉపాధి కూలీలు వేతనాలు పంపిణీ చేయాలని.. ఇది చట్టం చెప్తున్న మాట అది అమలు అయ్యే విధంగా అధికారులు కూడా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని.. పనిముట్లు, మెడికల్ కిట్టు టెంటు ఇవ్వాలని చట్టం చెప్తుందన్నారు.



ముప్పరాజ్ బ్రహ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు ఉపాధి కూలీలు ఐక్యంగా నిలబడి ఉపాధి పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ మీద ఉందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ప్లే సిప్లివ్వాలని, 2006వ సంవత్సరంలో ఇచ్చిన పనిముట్లు తప్ప ఇప్పటివరకు పనిముట్లు ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లెక్కిపోగు సామ్యూల్ అంగళకుర్తి ఆశీర్వాదం, అంగళకుర్తి ఆదం తిరుపతి వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య తదిరులు పాల్గొన్నారు.

# 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ జాన్వీ



ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. వేకువ ఝామును మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హెూమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హెూమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హెూమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమవ్వడం విశేషం.

# తెలుగు దర్శకుడిపై నటి కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు

తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. మీటూ ఉద్యమ పర్యవసానంలో చాలా మంది నటీమణులు మేల్ కోస్టార్స్ పై ఆరోపిస్తూ తెరపైకొచ్చారు. కొందరిపై కోర్టుల పరిధిలో విచారణలు జరిగాయి. ఏళ్ల తరబడి గ్యాప్ వచ్చాక ఆరోపించడం వల్ల ప్రయోజనం శూన్యం అని నిరూపణ అయింది. ఈ కేసుల్లో పోలీసులు సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికీ కొన్నేళ్ల క్రితం జరిగిన ఘటనలను ప్రస్థావిస్తూ నటీమణులు కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. పాపులర్ బాలీవుడ్ వెబ్ సైట్ తో మాట్లాడుతూ సయామీ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు 19 -20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అవకాశాల కోసం ప్రయత్నించగా, ఆ సమయంలో ఒక మహిళా ఏజెంట్ తనను రాజీ పడాల్సిందిగా దర్శకుడు కోరినట్టు తెలిపింది. అవకాశం కావాలంటే రాజీ పడాలని ఆమె సూచించింది. ఒక మహిళ ఇంకో మహిళతో ఈ మాట చెప్పడం ఆశ్చర్యపరిచిందని సయామీ ఇంటర్వ్యూలో వెల్లడించింది. మేడమ్ మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నాను. నేను పదే పదే దానిని రిపీట్ చేస్తూనే ఉన్నాను.. ఆపై చివరికి ఆమె ఇలా అంది. చూడండి.. మీరు అర్థం చేసుకోవాలి అని చెప్పింది. కానీ నేను ఆ మార్గంలో వెళ్లలేను. నా జీవితంలో నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక మహిళ ఇలా అనడం బాధించింది అని కూడా సయామీ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే సయామీ ఖేర్ ఆ మహిళా కాస్టింగ్ ఏజెంట్ ఎవరో చెప్పలేదు. తనను కమిట్ మెంట్ అడిగిన దర్శకుడు ఎవరో కూడా వెల్లడించలేదు. ఆమె నన్ను రాజీ పడమని చెప్పిందని



మాత్రమే అన్నారు. సయామీ తెలుగు చిత్రం రేయ్ (2015)తో తెలుగులో నటనా రంగ ప్రవేశం చేసింది. మిర్జ్యా (2016)తో హిందీలో అరంగేట్రం చేసింది. మౌళి (2018), చోక్డ్ (2020), వైల్డ్ డాగ్ (2021), ఘూమర్ (2023) చిత్రాలలో నటించింది. ఆమె స్పెషల్ (2020), ఫాదు (2022) అనే వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సయామి ఖేర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసారు. తెలుగు దర్శకుడు కమిట్మెంట్ అడిగాడని గుర్తు చేసుకున్నారు.

# అల్లు అర్జున్ అతిథిగా ఆ సంబరాలు..!

అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ స్టార్‌డం పుష్ప 2తో ఒక్కసారిగా పెరిగి పోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోల జాబితాలో చోటు దక్కించుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న బన్నీ-అట్లీ కాంబో మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీ ఈ సినిమా కోసం వర్క్ చేయబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం వర్క్ చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరి కాంబో మూవీ తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులకు ఆసక్తిని రేకెత్తిస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో అట్లీ సినిమా కోసం ఫిజికల్‌గా రెడీ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ప్రముఖ ట్రైనర్ సమక్షంలో రెడీ



అవుతున్న అల్లు అర్జున్ జులై నెలలో చిన్న బ్రేక్ తీసుకోబోతున్నట్లు సమాచారం అందుతోంది. యూఎస్‌లోని తెలుగు వారి కోసం ప్రత్యేక ఈవెంట్‌లో పాల్గొనేందుకు గాను అల్లు అర్జున్ వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. జులైలో జరగబోతున్న 8వ అమెరికా తెలుగు సంబరాల్లో అల్లు అర్జున్ పాల్గొనేందుకు ఓకే చెప్పారు. ఇప్పటికే అల్లు అర్జున్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## నివాస్ సినిమా న్యూస్

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.